
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 39.0 ; కనిష్ఠం : 29.0
ANDHRAJYOTHY
1

జోగుళాంబ గద్వాల జిల్లా వార్తలు
ఆదివారం 20 ఏప్రిల్ 2025

తరుగు తీస్తారని రోడ్డెక్కిన రైతన్నలు

- ధాన్యాన్ని రోడ్డుపై పోసి బైఠాయింపు
- ఎక్కడికక్కడ నిలిచిపోయిన బస్సులు

2


రోడ్డుపై ధాన్యాన్ని పోసి ఆందోళన చేస్తున్న రైతులు

రైతులకు మహా ప్రసాదం

భూ భారతి

- ధరణి నాలుగు గోడల మధ్య తయారు చేసిన చట్టం
- చెప్పినట్లే ధరణిని బంగాళాఖాతంలో కలిపేశాం
- సాదాబైనామా రైతులకు పరిష్కారం చూపాం
- అవగాహన సదస్సులో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి


ధరూర్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గద్వాల, ధరూర్ ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పేద రైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను అదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణి చట్టాన్ని బంగాళఖాతంలో కలిపేశారని అన్నారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో భూ భారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ధరణి ద్వార కలిగిన ఇబ్బందులు, దానితో నష్టపోయిన రైతులకు అండగా ఉండేందుకు భూభారతి చట్టం వచ్చామని వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరు, సర్వేనెంబర్లు, భూమి విస్తీర్ణం తప్పుగా పడితే రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించేంది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు భూ భారతి చట్టం ద్వార అధికారులు మీ గ్రామానికే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా పరిష్కారం చూపుతారని తెలిపారు. సాదాబైనామాతో కొనుగోలు చేసి తరతరాలుగు పాస్ పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారందరికి ఈ చట్టం పరిష్కారం చూపుతోందని వివరించారు. అయితే 2020 ధరణి చట్టంలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న అర్హులైన దరఖాస్తు దారులందరికీ పరిష్కారం చూపుతుందని వివరించారు. ఈ చట్టంలో ఏవైనా తప్పులు జరుగుతాయోనని మొదట పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు దిక్కుల నాలుగు జిల్లాలో నాలుగు మండలాల్లో దీనిని పరిశీలన చేస్తున్నామని వివరించారు. మే మొదటి వారం నుంచి రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి రైతులతో దరఖాస్తులు స్వీకరించి జూన్ 2వ తేదీ నాటికి పరిష్కారం చూపుతారని వివరించారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భవిష్యత్తు లో భూమికి కూడా భూధార్ కార్డును ఇచ్చేందుకు చట్టంలో పెట్టాం. దరణి చట్టంలోని లోపం వలన సాదాబైనామా దరఖాస్తులు 9,26,000 . పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని వివరించారు. గత ప్రభుత్వంలో కొందరు భూములు లేకపోయిన రైతబంధు తీసుకున్నారు. వారందరిని ఏరిపారేస్తున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ, రూ.500లకే గ్యాస్ తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలో జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.


భూ భారతి సదస్సుకు హాజరైన రైతులు, నాయకులు

అభివృద్ధికి ఆటంకం కలిగించొద్దు : ఎమ్మెల్యే బండ్ల



మంత్రులు వచ్చినప్పుడు సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి.. చిన్న సమస్యలను ముందుపెట్టి అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని కోరారు. వెనకబడిన ప్రాంతంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధికి బాటలు పడుతున్నాయని, మంత్రులు ఎవరొచ్చినా గౌరవంగా వారి సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. ముంపు గ్రామాల్లో ఇండ్లులేని సమస్యను మంత్రి ద్వార పరిష్కరించుకుందామని, గద్వాలలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయం మంజూరు చేయించుకోవాలని వివరించారు.

ఆధిపత్య రగడ

- అలిగిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్
- స్టేజీ కింద ప్రజలతో కలిసి కూర్చున్న సరిత


స్టేజీ పైకి పిలవలేదని నినాదాలు చేస్తూ కిందనే నిలిచిపోయిన సరిత వర్గీయులు

మంత్రి పర్యటన ఉద్రిక్తతల మధ్య సాగింది. ఎమ్మెల్యే వర్గం 30 వాహనాలతో కాన్వాయ్ రాగా.. సరిత వర్గం కూడా దాదాపు అన్ని వాహనాలతో వచ్చారు. సమావేశం ప్రాంగణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేరుకోగానే సభావేదిక పైకి పిలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్యే, ఎంపీలను పిలిచారు. మంత్రి వెంట వచ్చిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జి సరితలను పిలవకపోవడంతో కార్యకర్తలు, నాయకులు నిరసనతో పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ గందరగోళం మధ్యనే సభ ప్రారంభమైంది. ఆ వెంటనే సంపత్‌కుమార్ అక్కడి నుంచి వెళ్లి మంత్రి వాహనంలో కూర్చున్నారు. సరిత వేదిక కింద కుర్చీలో కూర్చున్నారు. సరిత వర్గం వారు ఎంపీతో వాగ్వాదం చేయడంతో ఎంపీ మల్లురవి కూడా కిందనే సరిత వద్ద కూర్చున్నారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా ఇరువర్గాల నాయకులు అనుకూల, వ్యతిరేక నినాదాలు చేశారు. మంత్రి పొంగులేటి మాట్లాడే సమయంలో మాత్రం అందరు శ్రద్ధగా విన్నారు. వాహనంలో వెళ్లేటప్పుడు మంత్రి రెండు నిమిషాలు సరిత, తిరుపతయ్యలతో మాట్లాడి వెళ్లిపోయారు.

తగ్గుతున్న ఆర్డీఎస్ నీటి మట్టం


కర్ణాటకలోని ఆర్డీఎస్ ప్రధాన కాలువ వద్ద 3 ఫీట్లుగా ఉన్న నీరు

3

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో శిథిలాల పరిశీలన


సొరంగం లోపల పనులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి, సిబ్బంది

2

పది రెట్లు పెరిగిన ట్రాఫిక్

- 44వ నెంబర్ జాతీయ రహదారిపై పదేళ్లలో భారీగా పెరిగిన వాహనాలు
- 3,700 నుంచి 15 వేలకు పెరిగిన రోజూ తిరిగే వాహనాల సంఖ్య
- రద్దీ ఎక్కువ కావడంతో గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఎక్కువవుతున్న సమయం
- ఎనిమిది లేన్ల రహదారుల విస్తరణకు ఇప్పటికే ప్రతిపాదనలు


అలంపూర్ టోల్‌ప్లాజా వద్ద భారీగా నిలిచిన వాహనాలు (ఫైల్)

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను చీల్చుకుంటూ వెళ్లే ప్రధానమైన జాతీయ రహదారి 44పై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా పెరుగుతోంది. కర్నూలు- హైదరాబాద్ మధ్యలో ఉన్న రహదారిని.. నేషనల్ హైవే అథారిటీలో భాగంగా ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే జాతీయ రహదారిగా మార్చి, ఎన్‌హెచ్7 అని నామకరణం చేశారు. కాలక్రమంలో దానిని ఎన్‌హెచ్ 44గా పేరు మార్చారు. దేశంలో అతిపెద్ద రహదారిగా దీనికి పేరుంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4,113 కిలో మీటర్ల దూరాన్ని ఈ రహదారి కవర్ చేస్తుంది. మొత్తం 11 రాష్ట్రాల గుండా ఈ రోడ్డు వెళ్తుండగా.. హైదరాబాద్- బెంగళూరు మార్గంలో వాహనాల రద్దీ విపరీతంగా ఉంటుంది. కర్ణాటకను- తెలంగాణను కలిపే రహదారుల్లో ఇది ప్రధానమైనదిగా చెప్పొచ్చు. అయితే గత పదేళ్లుగా ఈ రహదారిపై ట్రాఫిక్ ఎక్కువవుతోంది. దాదాపు పది రెట్లు ట్రాఫిక్ పెరిగినప్పటికీ.. రహదారి నిర్మించినప్పటి సౌకర్యాలే ఇంకా వాహనదారులకు అందుతున్నాయి. కొన్ని కల్వర్టులు,

(మిగతా 2లో..)

సౌకర్యాలు అంతంత మాత్రమే..

ఎన్‌హెచ్ 44ను నిర్మించిన సమయంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలే నేటికీ వాహనాదారులకు అందుతున్నాయి. కొన్ని సౌకర్యాలు నిరుపయోగంగా మారగా.. మరికొన్ని పనికిరాకుండా పోయాయి. బ్రిడ్జీల నిర్మాణం, అండర్‌పాస్‌లు, కల్వర్టులు మినహా పెద్దగా ఎలాంటి విస్తరణ పనులు జాతీయ రహదారిపై జరగలేదు. వాహనాల సంఖ్య భారీగా పెరగడంతో అందుకు అనుగుణంగా పార్కింగ్ సౌకర్యాలను కూడా మెరుగుపరచాలి. కానీ పార్కింగ్‌లు సరిపడా లేకపోవడంతో ప్రధాన రహదారిపైనే వాహనాలను నిలుపుతున్నారు. ఎస్‌వోఎస్ ఫోన్లు అసలు పనిచేయడం లేదు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా పెట్రోలింగ్ వాహనాల సంఖ్యను పెంచాల్సి ఉంది. ఉమ్మడి జిల్లా పరిధిలోని 204 కిలోమీటర్ల దూరంలో మూత్రశాలలు ఎక్కడా పనిచేయడం లేదు. కాలకృత్యాలు తీర్చుకోవడానికి వాహనాలను రోడ్లపైనే నిలుపుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాల్సిన టోల్‌ప్లాజా యాజమాన్యాలు కుంటిసాకులు చెబుతూ మీనమేషాలు లెక్కిస్తున్నాయి. ఇక జాతీయ రహదారుల వెంట హోటళ్లు, దాబాల నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా మారింది. పలుచోట్ల దాబాల్లో మద్యం సిట్టింగులు కూడా ఉండటంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. రద్దీ పెరిగిన దృష్ట్యా వెనువెంటనే ఈ రహదారి విస్తరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

నేటి నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

- గద్వాలలో 1,222 మంది..
- వనపర్తి జిల్లాలో హాజరుకానున్న 924 మంది విద్యార్థులు

గద్వాల సర్కిల్/వనపర్తి విద్యా విభాగం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సార్వత్రిక టెన్త్, ఇంటర్ పరీక్షలు నేటి (ఆదివారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు రెండు విడతల్లో కొనసాగుతాయని ఇన్‌చార్జి డీఈవో అబ్దుల్ ఘని, ప్రభుత్వ పరీక్షల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. గద్వాలలో ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, పదోతరగతి 501 మంది, ఇంటర్ 721 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. 5 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 5 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ఒకరు ఫ్లయింగ్ స్క్వాడ్, 64 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్‌ఫోన్‌లు తీసుకురాకూడదని సూచించారు. అదేవిధంగా వనపర్తి జిల్లాలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాసేందుకు మొత్తం నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్ష రాసేందుకు ఇంటర్ 544, పదో తరగతి 380 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. నలుగురు చీఫ్ సూపరింటెండెంట్‌లు, నలుగురు డిపార్ట్‌మెంటల్ అధికారులు, నలుగురు సిట్టింగ్ స్క్వాడ్స్, ఒకరు ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు - 65 మంది ఉన్నారు. పరీక్షలు ముగిసిన వెంటనే ఈ నెల 26 నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు వనపర్తి బాలుర జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా పరీక్షల సమన్వయకర్త గణేష్ కుమార్ తెలిపారు.

జేఈఈ ఫలితాలలో రిషి విద్యార్థుల ప్రభంజనం



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి జేఈఈ ఫలితాలలో రిషి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శనివారం విడుదల చేసిన ఫలితాలలో రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా 1000లోపు ర్యాంకులు సాధించారు. ఎన్. రోహిత్ రెడ్డి 308వ ర్యాంకు, జంగం శ్రీ తులసి 927వ ర్యాంకు సాధించారని రిషి జూనియర్ కళాశాల ఛైర్మన్ చంద్రకళ వెంకట్ తెలిపారు. అలాగే సాయి సుజన్ రెడ్డి 98.40 పర్సంటైల్, ఎస్.ప్రణీత్ కుమార్ 98.04 పర్సంటైల్, సాయి అక్షయ 97.76 పర్సంటైల్, తరుణ్ సాయి 96.76 పర్సంటైల్ సాధించగా, 90 పర్సెంటైల్ పైగా 36 మంది విద్యార్థులు సాధించారన్నారు. జేఈఈ అడ్వాన్స్‌కు 45 మంది విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ చంద్రకళ వెంకట్, అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ వెంకటయ్య, అకాడమిక్ డీన్ లక్ష్మారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డీన్ భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులను అభినందించారు.

జేఈఈ మెయిన్‌లో వాగ్దేవి దూకుడు



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్ విద్యా విభాగం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు విడుదల చేసిన జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి ఐఐటీ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాలలో రోహిత్ 99.80 పర్సంటైల్, మనోహర్ 99.46 పర్సంటైల్ సాధించారు. వీరితో పాటు ఓంకార్, ఆర్తి, కౌశిక్, అశ్విని, మమత, నవనీత్ గౌడ్, నవీన్, శివ, శరణ్య, గణేష్‌లు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి అడ్వాన్స్‌కు ఎంపికయ్యారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్‌తో సాధారణ విద్యార్థులు సైతం అసాధారణ ప్రతిభ కనబరిచి అద్వితీయ విజయం సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇదేవిధంగా కష్టపడితే జేఈఈ అడ్వాన్స్‌లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచిపేరు తీసుకరావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఐఐటీ నీట్ అకాడమీ ఇన్‌చార్జ్ పావని రెడ్డి, ప్రిన్సిపాల్ గీతా దేవి, యాజమాన్య సభ్యులు, ఆధ్యాపకలు రాఘవేంద్రరావు, శివకుమార్, నాగేందర్, సతీష్ రెడ్డి, ఎంసెట్ ఇన్‌చార్జి షాకీర్, యాకూబ్, సందీప్, సాదియా, గోవిందరాజులు, నాగరాజు, మహేష్ గౌడ్,రామ్‌రెడ్డి, శ్రావణి, వసంత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ జయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్-2025 తుది ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. ఉమ్మడి జిల్లాలోని తొలిసారిగా ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎం. విశాల్ 97.12 పర్సంటైల్ (ఆల్‌ఇండియా 281 ర్యాంక్) వి.సాకేత్‌కుమార్‌రెడ్డి 98.75 పర్సంటైల్ (ఆల్‌ఇండియా 2587 ర్యాంకు), కె.భీంసింగ్ రాథోడ్ (ఆల్‌ఇండియా 2683 ర్యాంకు), ఎం.తిరుపతి (ఆల్‌ఇండియా 4952 ర్యాంక్), కె.కేదర్‌నాథ్ 98.28 పర్సటైల్ (ఆల్ ఇండియా 6988 ర్యాంకు), ఎన్.వర్షిత్‌గౌడ్ 98.15 పర్సంటైల్ (ఆల్‌ఇండియా 7661వ ర్యాంకు) ఎన్.ప్రేమ్‌చంద్ (ఆల్‌ఇండియా 7682 ర్యాంకు)సాధించారు. వీరితో పాటు జీఎల్ఎస్ఎస్ వాత్సల్య 98.06 పర్సంటైల్, కె.భరత్ 96.16 పర్సటైల్, సి.జతిన్ 96.03 పర్సంటైల్, నాగకౌసిక 96.95 పర్సంటైల్, ఎం.భానుప్రదీప్ 95.43 పర్సంటైల్, పి.సాయిజశ్వంత్‌రెడ్డి 95.39 పర్సంటైల్, సాయిరేవంత్‌రెడ్డి 95.04 పర్సంటైల్, సాధించారు. వీరితోపాటు 90 పర్సంటైల్ సాధించిన వారు 48 మంది, 80 నుంచి 90 పర్సంటైల్ సాధించిన వారు 62 మంది సాధించారు. మొత్తం కళాశాలకు చెందిన 198 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఐఐటీకి అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కె.మంజులాదేవి, వి.లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కె. జనార్ధన్‌రెడ్డి , జి.వెంకటటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులను అభి నందించారు.

అక్షర విద్యార్థుల అద్భుత ఫలితాలు



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు ఐఐటీ- నీట్ అకాడమిక్‌కు చెందిన విద్యార్థులు జేఈఈ సెషన్-2 ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ తెలిపారు. అకాడమిక్ చెందిన చరణ్ తేజ అనే విద్యార్థి సెషన్-1లో 98.78, సెషన్-2లో 95.43 పర్సంటైల్ సాధించాడని, ఓవరాల్ ఫలితాలలో 98.78 పర్సంటైల్ సాధించారన్నారు. కళాశాలకు చెందిన శృతి, హర్షవర్ధన్, హస్‌నెన్, అఖిల్ అనే విద్యార్థులు 80 పర్సెంటైల్ పైగా సాధించారని తెలిపారు. విద్యార్థుల విజయం పట్ల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో జిల్లా విద్యార్థి ప్రతిభ



శివతేజ (98.74 శాతం

గద్వాల టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : తాజాగా వెల్లడైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థి శివతేజ (98.74 శాతం) పర్సంటైల్‌తో ప్రతిభ చాటాడు. గద్వాల మండలం అనంతపురం గ్రామానికి చెందిన పెద్ది విజయభాస్కర్, మాధవి దంపతుల కుమారుడు శివ తేజ జేఈఈ అడ్వాన్స్‌కు సైతం అర్హత సాధించాడు. ఓబీసీ కేటగిరి ఆల్‌ఇండియా స్థాయిలో 4,881 ర్యాంకు దక్కింది. ప్రతిభ చాటిన విద్యార్థిని గ్రామస్థులు అభినందించారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థి ప్రతిభ



విద్యార్థి అఖిలేష్‌ను, తండ్రిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ అంబయ్య

వంగూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గురుకుల విద్యార్థి సత్తా చాటాడు. మండలంలోని ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన అంకూరి రామచంద్రయ్య, లక్ష్మీ కుమారుడు అఖిలేష్ జేఈఈ మెయిన్స్ పరీక్షలో 94 పర్సంటైల్ సాధించాడు. ఈ సంద ర్భంగా అఖిలేష్‌ను శనివారం ప్రిన్సిపాల్ అంబయ్య, అధ్యాపకులు అభి నందించారు.

విద్యార్థికి సన్మానం



విద్యార్థి అదిబ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అమరచింత, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన అమరచింత విద్యార్థి మహమ్మద్ అదిబ్‌ను శనివారం పలువురు అభినందించి సన్మానించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 85.72 జాతీయ స్థాయిలో పర్సంటైల్ సాధించి ప్రతిభను చాటుకున్నాడు. జేఈఈ మెయిన్స్‌లో క్వాలిఫై అయిన అదిబ్ ఆల్ ఇండియా లెవెల్‌లో ఐఐటీ, ట్రిబుల్ ఐటీ కొరకు నిర్వహించే అడ్వాన్స్ పరీక్షకు అర్హత సా. దించాడు. అదిబ్ ఎంపిక పట్ల గ్రామానికి చెందిన తిరుమల సత్యనారాయ ణ, న్యాయవాది విజయ్ కుమార్, రవికుమార్, శ్రీకాంత్, కుబేర స్వామి, బాలరాజ్, చిన్న కురుమన్న, విజయ్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



అభివృద్ధి పనులపై చర్చిస్తున్న శృంగేరి శారదా పీఠాధిపతుల వారి శిష్య బృందం

అలంపూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాల్లో అభివృద్ధి పనులను, భక్తుల సౌకర్యాల అభివృద్ధిపై కమిటీ చేపడుతున్న పనులను దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు. అందులో భాగంగా శనివారం అభివృద్ధి కమిటీలో సభ్యులైన దేవాదాయ శాఖ స్థపతి వల్లీ నాయగం, తెలంగాణ దేవాదాయ శాఖ ధార్మిక అడ్వైజర్ గోవింద హరి, ఆర్కిటెక్ సూర్యనారాయణ మూర్తి, శృంగేరి శారదా పీఠాధిపతుల వారి శిష్య బృందం ఉభయ ఆలయాలను సందర్శించి స్వామి వారి గర్భాలయా లను పరిశీలించారు. వీరు ఆగమ శాస్త్రములు, పూజా విధానాలు, సేవలు వంటి తదితర అంశాలను పరిశీలించారు. నివేదికను శృంగేరి శారదా పీఠాదిపతుల వారికి సమర్పిస్తామని తెలియజేశారు. ఆలయ ఈవో పురేందర్ కుమార్, ఛైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్త జగదీశ్వర్ గౌడ్, ఆలయ అర్చ కులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో శిథిలాల పరిశీలన

- ప్రతేకాధికారి శివశంకర్ లోతేటి
- తవ్వకాలలో వెలువడిన కొండరాళ్లు, టీబీఎం శకలాలు
- లోకో ట్రైన్‌లో బయటకు తరలింపు
- రెండు రోజుల్లో నివేదిక ఇవ్వనున్న ప్రత్యేకాధికారి



శిథిలాలను తవ్వుతున్న యంత్రాలు

దోమలపెంట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం ప్రమాద ఘటన జరిగి 57 రోజులు కాగా నాటి నుంచి నేటి వరకు రెస్క్యూ బృందాలు తవ్వకాలు జరుపుతూ వస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న ఆరుగురు కార్మికుల ఆచూకీ కోసం అన్వేషణ కొనసాగించారు. ఇప్పటి వరకు సొరంగంలో జరిగిన పనులను పరిశీలించేందుకు ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి శనివారం రెస్క్యూ బృందాలతో కలిసి సొరంగంలో జరిగిన పనులను పరిశీలించారు. ప్రమాద ప్రాంతంగా ఉన్న డీ1 వరకు వెళ్లి ఆ ప్రాంతంలో చేపట్టిన పనులు, తవ్వకాలలో వెలువడిన బండ రాళ్లను, టీబీఎం మిషన్ కళాశాలను త్వరితగతిన బయటకు తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కన్వేయర్ బెల్ట్, లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలించడంతో పాటు, నీటి ఊటను ఎప్పటికప్పుడు పంపింగ్ చేయాలన్నారు. సొరంగంలో పని చేస్తున్న సహాయక సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 24 వరకు రెస్క్యూ సిబ్బంది స్వస్థలాలకు వెళ్లొద్దని ఆదేశించారు. సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ టీం మేనేజర్లు రాజేందర్‌రెడ్డి, మాధవరావు, ఎన్‌డీఆర్ఎఫ్, హైడ్రా, రైల్వే, జీఎస్ఐ, ఇరిగేషన్, జేపీ కంపెనీ, ర్యాట్ హోల్ మైనర్స్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సొరంగంలో ప్రమాదం జరిగిన నాటి నుంచి నేటి వరకు కొనసాగిన సహాయక చర్యలు, ఇబ్బందులు, ఇక ముందు చేయాల్సిన పనులు, ప్రస్తుతం సొరంగంలో ఉన్న క్లిష్ట పరిస్థితులు, అవసరమగు వసతులు తదితరి అంశాలపైన రెండు రోజుల్లో ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదికను ప్రతేకాధికారి శివశంకర్ లోతేటి సమర్పించనున్నట్లు సమాచారం. ఆచూకీ దొరకని ఆరుగురి కార్మికుల కుంటుంబాలకు ప్రభుత్వం తరుపున ఇవ్వనున్న రూ. 25 లక్షల చెక్కులను అందించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉయ్యాలోత్సవం

ముగిసిన బ్రహ్మోత్సవాలు



శేష వాహనంపై ఊరేగుతున్న స్వయంభువు లక్ష్మీ వేంకటేశ్వర స్వాములు

కృష్ణ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా కృష్ణ మండల పరిధిలోని గుడేబల్లూరు గ్రామంలో వెలసిన స్వయంభువు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం దేవాలయ ప్రాంగణంలో రుక్మిణి సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉయ్యాలోత్సవాన్ని వేద పండితులు శేషచారి, వెం కోబచారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్యాండ్ భాజాలతో పల్లకిలో పురవీధుల్లో ఊరేగించారు. గ్రామ ప్రవేశం, రాత్రి అర్చకుల నివాసం ముం దు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ నెల 11వ తేదీన ప్రారంభమై నేటితో బ్రహ్మోత్సవాలు ముగింపు పలికారు. స్థానిక ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయం సిబ్బంది రజినీకాంత్, శ్రీనివాస్, స్థానిక మాజీ సర్పంచులు చందాపూర్ నాగప్ప, ముస్కాకృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ వాకిటి లక్ష్మీ, నాయకులు నారాయణ, విజయ్ గౌడ్, సురేష్ గౌడ్, మజ్జిగ సురేష్, అంబ్రిష్, గ్రామ పెద్దలు సిద్దరామ్ రెడ్డి, పూజారి లక్ష్మణ పాల్గొన్నారు.

ప్రసవం కోసం వచ్చిన గర్భిణి మృతి

- అర్ధరాత్రి తర్వాత జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలింపు
- ప్రైవేట్ వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందంటూ బంధువుల ఆరోపణ



రేణుక (ఫైల్)

జడ్చర్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ప్రసవం కోసం వచ్చిన గర్భిణి రేణుక అలియాస్ వరలక్ష్మి అలియాస్ రేణమ్మ (24) మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని మా హాస్పిటల్‌లో శనివారం చోటుచేసుకున్నది. బాధిత కుటుంబ సభ్యులు, పోలీసులు, ఆసుపత్రి వైద్యులు తెలిపిన వివరాల మేరకు... రాజాపూర్ మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన రేణుకకు నవాబ్‌పేట మండలం పల్లెగడ్డకు చెందిన నరేందర్‌తో 2023 సెప్టెంబరులో వివాహం అయ్యింది. అనంతరం ఆ దంపతులు హైదరాబాద్‌లోని శివరాంపల్లిలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. గర్భవతి అయిన నాటి నుంచి హైదరాబాద్‌లోనే చికిత్స చేయించుకున్నది. తొలి కాన్పు సందర్భంగా జడ్చర్లలోని మా హాస్పిటల్‌కు రేణుక కుటుంబ సభ్యులు ఈ నెల 14న తీసుకువచ్చారు. పురిటినొప్పులు లేకపోవడంతో తిరిగి పంపించారు. అనంతరం మళ్లీ పురిటినొప్పులు రావడంతో శుక్రవారం తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రిలో అబ్జర్వేషన్‌లో ఉన్న రేణుకకు శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఫిట్స్ వచ్చాయి. ఈ సందర్భంలో ఆ సుపత్రికి సమీపంలోని మరో వైద్యుడుతో కలిసి ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు సొంత కారులో జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. రేణుక అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.



జడ్చర్లలోని మా హాస్పిటల్

వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందంటూ ఆరోపణ

ప్రసవం కోసం తీసుకువచ్చిన తమ బిడ్డ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిందంటూ మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు. రేణుకకు ఎలాంటి అనారోగ్యం లేదని, ఆసుపత్రి వైద్యులు అందించిన చికిత్సతోనే ఫిట్స్ వచ్చిఉంటాయని అనుమానం వ్యక్తంచేశారు. అంబులెన్స్‌లో కాకుండా డాక్టర్ సొంత కారులోనే జనరల్ ఆసుపత్రికి తరలించారంటేనే అనుమానం వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.

విచారణ చేపట్టిన మాస్ మీడియా అధికారి మంజుల

జడ్చర్లలోని మా హాస్పిటల్‌లో గర్భిణి మృతి చెందిన సంఘటన సమాచారం తెలుసుకున్న మాస్ మీడియా అధికారి మంజుల శనివారం జడ్చర్లలోని ఆసుపత్రిలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రసవం కోసం వచ్చిన గర్భిణి ఆరోగ్యం బాగానే ఉన్నదని, ఫిట్స్ వచ్చిన మహిళను ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడం వల్లే జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారని చెప్పారు. పూర్తి విచారణ చేపట్టి నివేదికను ఉన్నత అధికారులకు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

కేసు నమోదు

మృతురాలు రేణుక తండ్రి పరశురాములు ఆసుపత్రిపై చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జడ్చర్ల సీఐ కమలాకర్ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు చెప్పారు.

పది రెట్లు పెరిగిన ట్రాఫిక్

(1వ పేజీ తరువాయి)

బ్రిడ్జీలు, అండర్ పాసులు మినహా రహదారి విస్తరణ జరగడం లేదు. ఈ కారణంగా హైదరాబాద్- బెంగళూరు మార్గంలో వాహనదారులు గమ్యాలకు చేరుకోవడానికి సమయం పెరుగుతోంది. అలాగే ఏదైనా ప్రమాదం జరిగి ట్రాఫిక్ జామ్ ఏర్పడితే గంటల కొద్ది అందులో ఇరుక్కుపోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. బెంగళూరు- హైదరాబాద్ మార్గంలో ఉన్న ట్రాఫిక్ తీవ్రత దృష్ట్యా ఎప్పుడో విస్తరణ పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్న పరిస్థితి ఉంది. ఈ రెండు రాజధానుల మధ్య దూరం 571 కిలోమీటర్లు కాగా.. ఈ మధ్యలో ప్రస్తుతం నాలుగు వరుసల రహదారి అందుబాటులో ఉంది. దీన్ని ఎనిమిది లేదా 10 వరుసల రహదారిగా నిర్మించాలని ప్రతిపాదన ఉంది. అందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ నుంచి ఆమోదం రావాల్సి ఉంది.

రోజుకు 15 వేల వాహనాలు..

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో 204 కిలో మీటర్ల మేర జాతీయ రహదారి ఉంది. ఈ మార్గంలో మూడు టోల్‌ప్లాజాలు ఉన్నాయి. వీటి పరిధిలో గత పదేళ్ల నుంచి ఇప్పటివరకు పది రెట్లు ట్రాఫిక్ పెరిగింది. పదేళ్ల క్రితం ఈ టోల్ ప్లాజాల ద్వారా భారీ వాహనాలైన లారీలు, ట్రక్కులు రోజుకు 1,200 వెళ్తుండగా, ఇప్పుడా సంఖ్య 5 వేల వరకు పెరిగింది. అలాగే ఫోర్ వీలర్ వాహనాలు పదేళ్ల క్రితం 2,500 వరకు ఉంటే.. ప్రస్తుతం 10 వేలకు పైగానే ఉంది. పండుగలు, ప్రత్యేక రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతోంది. పదేళ్ల క్రితం సగటున 3,700 వాహనాలు ఈ మార్గం గుండా వెళ్లగా, ప్రస్తుతం సగటున 15 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇవి కాకుండా ఒక టోల్‌ప్లాజా నుంచి మరో టోల్‌ప్లాజా మధ్య తిరిగే వాహనాలు వీటికి అదనంగా చెప్పొచ్చు. అలాగే టూ వీలర్, త్రీ వీలర్ వాహనాలు కూడా ప్రయాణం సాగిస్తున్నాయి. వ్యక్తిగత వాహనాల వినియోగం భారీగా పెరగడంతో రోడ్లపై రోజు రోజుకు రద్దీ పెరుగుతోంది. కానీ అందుకు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగడం లేదు. హైదరాబాద్- బెంగళూరు మార్గాన్ని వెంటనే విస్తరించాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్-బెంగళూరు మధ్య మార్గాన్ని విస్తరించేందుకు ప్రతిపాదనలు పెట్టామని, అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లు పిలిచి.. రహదారిని విస్తరిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గతంలో తెలిపారు. గతంలోనే పదిలేన్ల విస్తరణకు సరిపడా భూసేకరణ చేసిపెట్టడం వల్ల విస్తరణ చేపడితే భూసేకరణ సమస్య ఉండదనే వాదన వినిపిస్తోంది.

తరుగు తీస్తారని రోడ్డెక్కిన రైతన్నలు

- ధాన్యాన్ని రోడ్డుపై పోసి బైఠాయింపు
- ఎక్కడికక్కడ నిలిచిపోయిన బస్సులు



రైతులతో మాట్లాడుతున్న సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథం

వనపర్తి రూరల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా కేంద్ర మండల పరిధిలోని పెద్దగూడెం తండాలో రైతన్నలు శనివారం రోడ్డెక్కారు. ధాన్యంలో ఎక్కువ మొత్తంలో తాలు ఉన్నందున తరుగు తీస్తామని కొనుగోలుదారులు చెప్పడంతో రైతులు ధాన్యాన్ని రోడ్డుపై పోసి ఆందోళన చేపట్టారు. పంట చేతికొచ్చే సమయానికి ఒక పక్క విద్యుత్ కోతలు, మరోపక్క సాగు నీటి కరతతో ఇబ్బందులు పడుతూ పండించిన ధాన్యాన్ని కల్లానికి తీసుకువస్తే షరతులు విధించడం ఏంటని ప్రశ్నించారు. ఒకపక్క ప్రభుత్వం ధాన్యాన్ని తరుగు లేకుండా ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని చెబుతున్నా కొనుగోలుదారులు ఇబ్బందులు పెట్టడం సరికాదని ఆవేదన వ్యక్తంచేశారు. తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. దీంతో వాహనాల రాకపోకలు రెండు గంటల పాటు నిలిచిపోయాయి. వాహనాలకు దారి వదలాలని రైతులకు పోలీసులు నచ్చచెప్పినా వినలేదు. జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కాశీవిశ్వనాథం ఘటనా స్థలానికి వచ్చి తరుగు తీయకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతన్నలు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రైతులు ధర్మానాయక్, నారాయణ నాయక్, టిక్కు నాయక్, గోపాల్, సూర్య నాయక్, చందు నాయక్, రవీందర్ నాయక్, లోక్య నాయక్, జానియా నాయక్, కృష్ణ, బుచ్చయ్య నాయక్, భీముడు నాయక్, శత్రు నాయక్ తదితరులు ఉన్నారు.



రైతుల ఆందోళనతో నిలిచిపోయిన వాహనాలు

'చెక్' పెట్టేశారు!

- నారాయణపేట జిల్లా సరిహద్దుల్లో ఆరు చెక్‌పోస్టుల ఏర్పాటు
- కర్ణాటక ధాన్యం జిల్లాలోకి రాకుండా నిఘా
- యాసంగి ధాన్యం కొనుగోళ్లు ముగిసే వరకు తనిఖీలు



చేగుంట చెక్‌పోస్టు దగర పోలీస్, రెవెన్యూ సిబ్బంది

నారాయణపేట, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లాలో కొనుగోళ్ల దృష్ట్యా పొరుగు రాష్ట్రాల నుంచి తెలంగాణకు ధాన్యం రాకుండా నిరోధించడానికి జిల్లా సరిహద్దులో ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. జిల్లాలోని నారాయణపేట మండలం జలాల్‌పూర్ దగ్గర కర్ణాటక సరిహద్దులో చెక్‌పోస్టు ఏర్పాటు చేయగా దామరగిద్ద మండలం కాన్‌కుర్తి దగ్గర, కృష్ణ మండలం చేగుంట దగ్గర, కృష్ణ బ్రిడ్జి దగ్గర, ఊట్కూర్ మండలం సమస్తాపూర్ దగ్గర, మాగనూర్ మండలం ఉజ్జెల్లి దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్టుల దగ్గర పోలీస్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు ఉండి పూర్తి స్థాయిలో నిఘా ఉంచారు. కర్ణాటక ధాన్యం రాకుండా చెక్ పెట్టనున్నారు. వచ్చే ప్రతి వాహనాన్ని చెక్ చేస్తూ వేబిల్లులు తనిఖీ లు చేస్తారు. ఎలాంటి అనుమతులు లేకుంటే పట్టుకుం టారు. ప్రతీ వాహన నెంబరును చెక్‌పోస్టు దగ్గర ఉంచిన రిజిష్టర్‌లో నమోదు చేస్తారు. వ్యాపారులపై ప్రత్యేక నిఘా ఉంచి సరిహద్దు చెక్‌పోస్టుల దగ్గరనే జిల్లాలోకి ధాన్యం రాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట డీఎస్పీ లింగయ్య శుక్రవారం మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోకి రాకుండా పూర్తి స్థాయి నిఘా ఉంచి సరిహద్దులో ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్, రెవెన్యూ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ విస్తృతంగా తనిఖీలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

క్రైం కార్నర్

ఊర్కొండపేట ఘటనపై సీన్ రీ కన్‌స్ట్రక్షన్

ఊర్కొండ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండ పేటలో జరిగిన అత్యాచార ఘటనపై శనివారం రెండవ రోజు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ నిర్వహించారు. గత నెల 29న ఊర్కొండ పేట అభయాంజనేయ స్వామి దైవ దర్శనానికి వచ్చిన వివాహితపై ఏడు గురు దుండగులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసు నిర్ధారణలో భాగంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీన్ రీకన్‌స్ట్రక్షన్ నిర్వహించారు. శనివారం ముగ్గురు నిందితులు మహేష్ గౌడ్, హరీష్ గౌడ్, మట్ట ఆంజనేయులును సంఘటన స్థలానికి తీసుకు వచ్చారు. నేరానికి పాల్పడిన తీరును మొదటి నుంచి చివరి వరకు జరిగిన పరిణామాలపై ఆరా తీశారు. సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలపై నిందితులను ప్రశ్నించారు. బాధితురాలి వస్తువులు, డబ్బులు తీసుకుని వాటిని ఎక్కడ భద్రపరిచారు? అనే కోణంలో నిందితులను పదేపదే ప్రశ్నలను సంధిస్తూ సమాధానాలు రాబట్టారు. అనంతరం గ్రామంలో మట్ట ఆంజనేయులును మినహాయించి మిగతా ఇద్దరిని ఇళ్లకు తీసుకెళ్లి విచారించి దుస్తులతోపాటు ఒక బైకు కొంత నగదును పంచాయతీ కార్యదర్శి సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ప్రధానంగా గ్రామంలో నిందితులు ఇళ్ల వద్ద మహిళలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున గుమికూడారు. నిందితుల కుటుంబ సభ్యులు రోదిస్తుండటంతో గ్రామస్థులు సైతం కన్నీరుమున్నీరుగా విలపించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత...



మద్దూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించిన ట్రాక్టర్లు

మద్దూర్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను మద్దూర్ పోలీసులు పటుకున్నారు. ఎస్‌ఐ విజయ్ కుమార్ అందించిన వివరాల మేరకు.. మద్దూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుండుమాల్ మండలం వీరారం గ్రామ వాగునుంచి శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను సిబ్బంది పట్టుకొని మద్దూర్ ఠాణాకు తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న రాఘవేందర్, లక్ష్మణ్, కన్నప్ప, చెన్నప్ప, లక్ష్మయ్యలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్.ఐ తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చాగాపురంలో వ్యక్తి మృతి

ఇటిక్యాల ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామంలో శనివారం బస్టాండ్ దగ్గర అనుమానాస్పద స్థితిలో మౌలాలి (54) మృతి చెందినట్లు మృతుని బంధువులు పిర్యాదు చేసినట్లు ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. చాగాపురం గ్రామానికి చెందిన నర్సింహులు తల్లితో మృతుడు మౌలాలి గత నాలుగు రోజుల క్రితం రాత్రి మాట్లాడుతున్నాడు. ఇది గమనించిన కుమారుడు మా అమ్మతో రాత్రి సమయంలో పని ఏమిటని గొడవపడి నర్సింహులు అతడిని కర్రతో కొట్టగా, తీవ్ర గాయాలైనట్లు మృతుని బంధువులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. కాగా నర్సింహులు కొట్టిన గాయాల వల్లే శనివారం ఉదయం బస్టాండ్ దగ్గర మృతి చెందాడని, అతడిపై చర్య తీసుకోవాలని మృతుని అల్లుడు శేక్షావలి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కేటీదొడ్డి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనుల్లో భాగంగా పొలంలో గుంతలు తవ్వుతుండగా గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల కేంద్రం శివారులో చోటుచేసుకుంది. ఎస్‌ఐ శ్రీనివాసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం బస్సాపురం గ్రామానికి చెందిన కొంతమంది ఉపాధి హామీ కూలీలు బస్సాపురం, కేటీదొడ్డి శివారులో గల ప్రభుత్వ భూమిలో గుంతలు తవ్వుతుండగా కుళ్లిన వాసన వచ్చింది. దీంతో అనుమానం వచ్చి అక్కడే కప్పిపెట్టిన మట్టిని తవ్వి చూడగా మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. వెంటనే కేటీదొడ్డి పోలీసులకు సమాచారం అందించడంతో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను, కేటీదొడ్డి ఎస్సై శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

ఇటిక్యాల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇటిక్యాల మండలం షాబాద గ్రామంలో శనివారం ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెంది నట్లు ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. షాబాద గ్రామానికి చెందని చిన్న రామకోటి (60)ట్రాక్టర్‌పై పొలం పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా శనిగపల్లి, షాబాద గ్రామాల మధ్య ఉప్పరి రంగన్న పొలం దగ్గర ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడగా చిన్నరామకోటికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో చిన్న రామకోటి మృతి చెందాడు. మృతుని సోదరుడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

జడ్చర్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల మునిసిపాలిటీలోని నిమ్మబావిగడ్డ సమీపంలోని ఎర్రగుట్ట డబుల్‌బెడ్‌రూం కాలనీలోని క్యాతరమోని వెంకటేశ్ ఇంట్లో చోరీ అయ్యిందని జడ్చర్ల సీఐ కమలాకర్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఇంటికి తాళం వేసి జడ్చర్లలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వివాహానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చే సరికి తాళం విరగ్గొట్టి ఉండటం, ఇంట్లో దాచి పెట్టిన బంగారు వస్తువులు చోరీ అయ్యాయని తెలిపారు. సుమారు 4తులాల బంగారు వస్తువులు, 16తులాల వెండి ఆభరణాలు చోరీ అయ్యాయని వెంకటేశ్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడ్తున్నట్లు సీఐ కమలాకర్ తెలిపారు.



క్రికెట్‌కు కొత్త కళ

- ఎండీసీఏ మైదానంలో టర్ఫ్ వికెట్ పిచ్
- ముమ్మరంగా పనులు... త్వరలో అందుబాటులోకి..
- దేశవాళి, రంజీ పోటీల నిర్వహణకు అనువు
- టర్ఫ్ వికెట్ నిర్మాణ పనులకు రూ.60లక్షల వ్యయం



టర్ఫ్ వికెట్‌కు భూమి పూజ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపీ, ఎండీసీఏ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ శ్రీనివాస్‌రావు(ఫైల్)

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బోయపల్లి సమీపంలో గల మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ సంఘం మైదానం(ఎండీసీఏ)లో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే టర్ఫ్ వికెట్ పిచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. మైదానంలో గత రెండు నెలలుగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. తెలంగాణ కంబైన్డ్ జిల్లాలో మొదటి టర్ఫ్ వికెట్ పిచ్‌లు మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయనుండటం విశేషం. గత ఏడాది అక్టోబర్‌లో టర్ఫ్ వికెట్ పిచ్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పిచ్‌లు అందుబాటులోకి వస్తే దేశవాళి, రంజీ, జాతీయస్థాయి క్రికెట్ టోర్నీలు నిర్వహించేందుకు అనువుగా ఉంటుంది. క్రికెట్ క్రీడాకారులు టర్ఫ్ వికెట్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రూ.60 లక్షల వ్యయంతో..

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) రూ.60లక్షల వ్యయంతో టర్ఫ్ వికెట్ పిచ్‌లు నిర్వంచేందుకు ఎండీసీఏ మైదానానికి కేటాయించారు. తొలి విడతగా రూ. 20లక్షలు విడుదల చేసింది. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మైదానం మధ్యలో మూడు టర్ఫ్ వికెట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. పిచ్ కోసం నల్లరేగడి, ఎర్ర మట్టి, ఇసుక, కంకరతో నింపి చదును పనులు, పిచ్‌పై బార్బరస్ గడ్డి నాటారు. మైదానంలో వర్షపు నీరు నిలవకుండా ఎత్తు పెంచి మైదానం చుట్టూ అంతర్గత పైప్‌లైన్ వేస్తున్నారు. అనంతరం మైదానం మొత్తం పచ్చగడ్డి(గ్రీనరీ) ఏర్పాటు చేయనున్నారు. గడ్డికి నిత్యం నీరందించేందుకు వీలుగా స్ప్రింక్లర్లు ఏర్పాటు చేస్తారు. మరో రెండు వారాల్లో మూడు టర్ఫ్ వికెట్‌లు అందుబాటులోకి రానున్నాయి.

దేశవాళి, రంజీ పోటీల నిర్వహణకు అనువు..

టర్ఫ్ పిచ్‌లు అందుబాటులోకి వస్తే దేశవాళి, రంజీ పోటీల నిర్వహణే కాకుండా అంతర్జాతీయ స్థాయి మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుంటుంది. జిల్లా క్రీడాకారులు ఈ మైదానాల్లో సాధన చేసి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర, హెచ్‌సీఏ, 2డే, 3డే లీగ్ పోటీలు టర్ఫ్ వికెట్‌లో ఆడేందుకు ఇబ్బంది పడేవారు. మరి కొంతమంది క్రీడాకారులు ఇక్కడే సాధన చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

గణేశ్ అనే క్రీడాకారుడు రంజీకి ఎంపిక కావ టం కాకుండా, ఇంగ్లాడ్ కౌంటీలో చోటు దక్కించు కున్నాడు. టర్ఫ్ వికెట్ సాధన చేస్తే ఎంతో మంది ప్రతిభ గల క్రీడాకారులు వెలుగులోకి రానున్నారు.

మేలో అందుబాటులోకి.....



తెలంగాణ కంబైన్డ్ జిల్లాలో మొదటి టర్ఫ్ వికెట్ పిచ్ మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) రూ.60లక్షల వ్యయంతో టర్ఫ్ వికెట్ పిచ్‌లు చేపడుతున్నది. హెచ్‌సీఏ ప్రత్యేక దృష్టి సారించి పనులు చేపడుతున్నది. మే1 నుంచి నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాల నాటికి అందుబాటులోకి తీసుకువచ్చేల చర్యలు తీసుకుంటున్నాం. రంజీ, దేశవాళీ మ్యాచ్‌ల నిర్వహణకు పిచ్ ఉపయోపడుతుంది.

-ఎం.రాజశేఖర్, జిల్లా క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి

ఈసీహెచ్‌ఎస్, సీఎస్‌డీ క్యాంటిన్‌ను పరిశీలించిన మేజర్ జనరల్



రికార్డులు పరిశీలిస్తున్న మేజర్ జనరల్ అజయ్ మిశ్రా

మహబూబ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం సబ్ ఏరియా జనరల్ మేజర్ అజయ్ మిశ్రా, కోలోనల్ సుమిత్‌కుమార్ శనివారం ఈసీహెచ్‌ఎస్, సీఎస్‌డీ క్యాంటిన్‌ను పరిశీలించారు. అనంతరం సైనిక్ వెల్ఫేర్ కార్యాలయంలో మాజీ సైనికుల సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా మాజీ అధ్యక్షుడు వి.వే ణుగోపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఎంఆర్‌కే రెడ్డి అడ్వైజర్ వెంకటయ్యగౌడ్, బోర్డు మెంబ ర్ వీఎస్‌ఆర్‌కే ప్రసాద్, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్టాఫ్ క్యాటిన్ మేనేజర్ సాయిరెడ్డి ఈసిహెచ్‌ఎస్, సిబ్బంది నిఖిల్ కవిత పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు

- చిన్నంబావిలో 41.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత

నారాయణపేట/వనపర్తి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా శనివారం ఎండలు తీవ్రంగా నమోదయ్యాయి. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో 41.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. అత్యల్పంగా రేవల్లి మండలంలో 24.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మహబూబ్‌నగర్ జిల్లాలో గరిష్ఠంగా 39 డిగ్రీలు, కనిష్ఠంగా 27.1 డిగ్రీలు నమోదైంది.

నాగర్‌కర్నూలు, నారాయణపేట జిల్లాల్లో గరిష్ఠంగా 37 డిగ్రీలు, కనిష్ఠంగా 27 డిగ్రీలు నమోదైంది.

శ్రీసాయి నర్సింగ్ హోమ్ ఆసుపత్రి సీజ్

రిజిస్ట్రేషన్ రద్దు

- అనస్థీషియా వైద్యులు లేకుండానే ఫోర్జరీ సంతకాలతో మత్తు మందు ఇచ్చిన వైనం
- పూర్తి వివరాలు సేకరించి శ్రీసాయి నర్సింగ్ హోమ్ వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు
- వివరాలు వెల్లడించిన జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు



శ్రీసాయి నర్సింగ్ హోమ్ సీజ్ చేస్తున్న జిల్లా వైద్యాధికారి

ఆత్మకూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. అందులో భాగంగానే ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్‌లో అర్హత కలిగిన వైద్యులు లేకుండానే వైద్యం చేస్తూ పేదల ప్రాణాలతో చెలగాటమాడే దుస్థితి నెలకొంది. అనస్థీషియా వైద్యులు(మత్తుమందు ఇచ్చే వైద్యులు) లేకుండానే పేషెంట్‌కు మత్తు మందు ఇచ్చి సిజేరియన్ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.

శ్రీసాయి నర్సింగ్ హోమ్‌లో ఈ నెల 8వ తేదీన సిజేరియన్ కోసం వచ్చిన ఓ గర్భిణీకి తల, మొండెం వేరు చేసి మృత శిశువును బయటకు తీసిన దుస్థితి పాఠకులకు తెలిసిందే. ఈ సందర్భంగా సీసీ ఫుటేజ్‌లో పరిశీలించిన అనంతరం శనివారం జిల్లా వైద్యాధికారి శ్రీసాయి నర్సింగ్‌ను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన వివరాలు వెల్లడించారు. 8వ తేదీన ఓ గర్భిణీ ప్రసవం కోసం ఆసుపత్రికి వస్తే మత్తు మందు ఇచ్చే వైద్యులు లేకుండానే ఆయన పేరుపై ఫోర్జరీ సంతకాలు చేసి ఆసుపత్రికి చెందిన వైద్యులు సుబ్బారెడ్డి మత్తు మందు ఇచ్చినట్లు... మత్తు మందు ఇచ్చే వైద్యుని సమాచారం మేరకు వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం మత్తుమందు ఇచ్చే వైద్యులు పేషెంట్ పరిస్థితి ఆధారంగా మత్తు మందు ఇవ్వాల్సి ఉంటుంది. అలా కాకుండా పేషెంట్‌కు ఎక్కువ మోతాదులో ఇస్తే పేషెంట్ ప్రాణానికే ప్రమాదం వచ్చే అవకాశం కూడా ఉంది. అలాగే గర్భిణీకి శస్త్ర చికిత్స చేసే గైనకాలజిస్టు లేకుండా ఆపరేషన్ చేసి ఉంటారని ఆరోపణలు కూడా లేకపోలేదు. అలాంటి వివరాలను కూడా పూర్తిస్థాయిలో విచారణ చేసి సంబంధిత వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని ఆయన తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులలో తెలిసీ తెలియని వైద్యులు అర్హతకు మించి ఆపరేషన్లు చేసి ప్రాణాల మీదకు వచ్చిన అనంతరం ఇతర ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తుంటారు. కావున ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునే విధంగా ప్రతినిత్యం గ్రామాల్లో ఏఎన్ఎం ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తున్న పరిస్థితి మారడం లేదు. ఇప్పటికైనా గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునే విధంగా గ్రామాల్లో అవగాహన పెంచాలి. ఈ కార్యక్రమంలో వైద్యులు వంశీకృష్ణ, డెమో రవికుమార్, రాజు ఉన్నారు.

జడ్చర్ల డిగ్రీ కళాశాలకు ప్రథమ బహుమతి



తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకుంటున్న జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ సదాశివయ్య

జడ్చర్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో మెరుగైన భూమాత కోసం అనే అంశంపై స్టాల్స్ ఏర్పాటు చేయగా, అందులో జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ సమీపంలోని ఎర్త్‌సెంటర్‌లో శనివారం మెరుగైన భూమాత కోసం లీడర్ల సమావేశం(యూత్ లీడర్స్ కాంక్లేవ్ ఫర్ బెటర్ ఎర్త్) నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ సమావేశంలో సుమారు 500 మంది పాల్గొనగా, 'భూమిని కాపాడుకుందాం' అనే అంశంపై ఏర్పాటు చేసిన 30స్టాల్స్‌లో జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించింది. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 3 ప్రోగ్రాం అధికారి డాక్టర్ సదాశివయ్య ఆధ్వర్యంలో కళాశాలలోని బొటానికల్ గార్డెన్, అనేక రకాల విత్తనాలు, పాముల సంరక్షణ అనే అంశాలపై స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య, బొటానికల్ గార్డెన్ కోఆర్డినేటర్ డాక్టర్ సదాశివయ్యలు తెలిపారు. ఎన్‌సీసీ ఏఎన్‌వో డాక్టర్ రాజేశ్వరీ, పరిశోధక విద్యార్థులు పరమేశ్, సురేశ్, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు రవీందర్, సాయి, భరత్, శివ, సాయికుమార్, ఇందు, మేఘన, అనసూయ, సాయిరాం, శివసాయి, శ్రీకాంత్, నందులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం - కేసు నమోదు

జడ్చర్ల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి సమీపంలోని శ్రీసలాసర్ జిన్నింగ్ మిల్లు పరిశ్రమ క్వార్టర్స్‌లో ఉంటున్న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన యువతి కనిపించడం లేదంటూ యువతి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జడ్చర్ల సీఐ కమలాకర్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం మీర్జాపూర్ జిల్లా భయిలీఖాస్ గ్రామానికి చెందిన 17 సంవత్సరాల వయస్సున్న రబీనా ఈ నెల 16వ తేదీ నుంచి కనిపించడంలేదంటూ తల్లి కుంతాదేవి ఫిర్యాదు చేసిందని తెలిపారు. మధ్యాహ్నం అనంతరం తన కుమార్తె రబీనా కనిపించడం లేదని, ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడ్తున్నట్లు సీఐ కమలాకర్ తెలిపారు.

తగ్గుతున్న ఆర్డీఎస్ నీటి మట్టం



ఆర్డీఎస్ ప్రధాన ఆనకట్ట వద్ద తగ్గిన నీటి మట్టం



తెలంగాణ సరిహద్దు సింధనూర్‌లో 2 ఫీట్లుగా ప్రవహిస్తున్న ఆర్డీఎస్ నీరు

అయిజ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఆర్డీఎస్ నీటి మట్టం తగ్గు ముఖం పట్టింది. అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ, రాజోళి, వడ్డేపల్లి, అలంపూర్ మండలాలకు ప్రధాన తాగు, సాగునీటి వనరు ఆర్డీఎస్. తుంగభద్ర నదిలో ఆర్డీఎస్ నీటి వాటాను రాయలసీమ, తెలంగాణలోని అలంపూర్ రైతులు పంట సాగుకు వాడుకోవాల్సి ఉంది. ఖరీఫ్‌లో వరి సాగు పూర్తి కాగానే రబీలో తిరిగి వరి సాగుచేశారు. పంట చేతికందుతుందన్న దశలోనే గత 20 రోజుల క్రితం వాటా నీరు అయిపోయింది. పంటలను కాపాడుకునేందుకు రైతులు అధికారులు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నారు. ఫలితం దక్కలేదు. ఆశ వదులుకున్న తరుణంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ వాటా కింద 2 టీఎంసీల నీరు తుంగభద్ర డ్యాం నుంచి తుంగభద్రానది దిగువకు నీరు వదలాలని కోరటంతో రోజూ 5 టీఎంసీల చొప్పున నీరు నది దిగువకు వదిలారు. గత 5 రోజుల క్రితం నీరు కర్ణాటకలోని ఆర్డీఎస్ ప్రధాన ఆనకట్టకు చేరుకుని, అక్కడి ప్రధాన కాలువ ద్వారా తెలంగాణ ప్రాంతాలకు నీరు దిగువకు ప్రవహించింది. దాదాపు 5 రోజులుగా నీరు అందటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఆఖరి తడులు తడిపేశారు. ప్రస్తుతం ఆనకట్టలోను, కాలువలోను నీటి నిల్వశాతం తగ్గుతూ వస్తోంది. గతంలో కర్ణాటకలోని ఆర్డీఎస్ ప్రధాన ఆనకట్ట వద్ద 8 ఫీట్ల నీరు నిల్వ ఉండగా రోజు రోజు తగ్గుతూ వస్తోందని ఆర్డీఎస్ ఏఈ రామదాసు తెలిపారు. శనివారం నాటికి 3.8 ఫీట్లుగా ఉందని తెలిపారు. అక్కడే ప్రధాన కాలువలో నీటి ప్రవాహం 3.4 ఫీట్లుగా ఉన్నట్లు తెలిపారు. కర్ణాటకలోని 3.2 కిలో మీటర్ల పరిధిలో కాలువలో 3.2 ఫీట్లుగా ఉన్నట్లు తెలిపారు.

ప్రస్తుతం తెలంగాణ సరిహద్దు సింధనూర్‌లో కాలువలో నీటి ప్రవాహం 2.2 ఫీట్లుగా ఉన్నట్లు తెలిపారు. 3 రోజులలో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోయే అవకాశం ఉందని వివరించారు. రైతుల పంటకు కావాల్సిన నీరు పూర్తిస్థాయిలో అందిందని తెలిపారు.

న్యూస్ బాక్స్

డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ధరూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మహాత్మజ్యోతిరావు పూలే సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బంగి హుసేనప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష లేకుండానే బీఎస్సీ (ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఎస్‌సీఎస్, ఎంఎస్‌డీఎస్, ఎంబీజెడ్‌బీ), బీకాం(సీఏ), బీబీఎం, బీఏ(ఈపీసీ) కోర్సుల్లో చేరవచ్చని తెలిపారు. 2025లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు 40శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీసీ గురుకులాల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు దరఖాస్తు ఇవ్వాలని పేర్కొన్నారు.

రేపు ఐటీఐ అప్రెంటిస్‌షిప్ మేళా

గద్వాల టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల వద్ద సోమవారం ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్‌వీవీ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మేళాలో హైదరాబాద్‌కు చెందిన పలు కంపెనీలు పాల్గొంటాయని, ఐటీఐ ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తమ వెంటక ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ పత్రాలు తెచ్చుకోవాలని సూచించారు.

23 నుంచి వేసవి సాంస్కృతిక శిక్షణ శిబిరాలు

గద్వాల టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బాలభవన్‌లో వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 23వ తేదీ నుంచి వేసవి సాంస్కృతిక శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు బాలభవన్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 40 రోజుల పాటు జూన్ 2వ తేదీ వరకు సాగే ఈ శిబిరంలో నృత్యం, సంగీతం, చిత్రలేఖనం, వాయిద్యం, కుట్టు, అల్లికల అంశాలతో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఐదేళ్ల నుంచి 16ఏళ్లలోపు వారు ప్రవేశానికి అర్హులని పేర్కొన్నారు. ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

వడ్డేపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదుకు పట్టణ, గ్రామస్థాయిలో విశేష స్పందన లభిస్తుందని తెలుగునాడు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురగౌని గజేంద్రగౌడ్ అన్నారు. శనివారం శాంతినగర్ 171 బూత్‌లో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభించారు. కార్యక్రమంలో శివకుమార్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

అలంపూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రేషన్‌బియ్యం తరలిస్తుండగా శనివారం పట్టుకున్నట్లు ఎస్‌ఐ వెంకటస్వామి తెలిపారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన కురువ మధుబాబు నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని లింగనవాయి గ్రామం మీదుగా కర్నూలుకు తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డ క్షేమం

మానవపాడు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంతోనే గర్భిణి, బాలింత, శిశువు, కిశోర బాలికలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో సుజాత అన్నారు. పోషణపక్షం కార్యక్రమం శనివారం మండల కేంద్రంలోని రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. లక్ష్మీ, చంద్రన్న, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలోని మంగంపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు శీమంతం, ప్రీ స్కూల్ డేను నిర్వహించారు. రక్తహీనత గురించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ శ్రీరాములు, అంగన్‌వాడీ టీచర్ భీమేశ్వరి ఉన్నారు.

రేపు భూ భారతిపై అవగాహన

ఉండవల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం మధ్యాహ్నం 3గంటలకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్, హక్కుల రక్షణ, నమోదు ప్రక్రియ, రైతులకు చట్టం ద్వారా లభించే ప్రయోజనాలపై అధికారులు వివరిస్తారని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు సదస్సుకు హాజరుకావాలని కోరారు.

పశువులకు టీకాలు

ధరూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నామని మండల పశు వైద్యాధికారి వెంకట్‌రాజు తెలిపారు. శనివారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని బూరెడ్డిపల్లి గ్రామంలో 125 ఆవులు, ఎద్దులు, గేదెలకు టీకాలు వేశారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పవన్‌కుమార్, రషీద్, రైతులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనకు భారీ బందోబస్తు

- కొన్ని వాహనాలను మినహా అనుమతించని పోలీసులు
- నాయకులు, పోలీసులకు మధ్య వాగ్వాదం
- వర్గపోరు సమాచారం ముందే పసిగట్టిన పోలీసులు



గద్వాలలోని పాతకలెక్టరేట్ గేట్ సమీపంలో మోహరించిన పోలీసులు

గద్వాల క్రైం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గద్వాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత మధ్య వర్గపోరు ఉందని, దీంతో జరగరాని ఘటనలు చోటు చేసకుఉనే అవకాశాలు ఉన్నాయని ముందే పసిగట్టిన పోలీసులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనకు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలో దాదాపు 300 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించారు. జిల్లా కేంద్రంలోని హెలిప్యాడ్ వద్ద దిగి అక్కడి నుంచి ధరూర్‌కు రోడ్డు మార్గంలో వెళ్లాల్సి ఉండటంతో కాంగ్రెస్ శ్రేణులు భారీగా వాహనాలతో తరలి వచ్చారు. గేటు వద్దకు లోపలికి వెళ్లే క్రమంలో కేవలం తమ జాబితాలో ఉన్నవారిని, ప్రధాన వ్యక్తులను మాత్రమే హెలిప్యాడ్ వద్దకు అనుమతించడంతో సరిత వర్గానికి చెందిన కొందరు నాయకులు పోలీసులతో వాగ్వాదం చేయడంతో పాటు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమల్‌ను మొదట లోపలికి పంపేందుకు పోలీసులు నిరాకరించడంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. తమ జిల్లా అధ్యక్షుడిని పంపాలని కార్యకర్తలు పోలీసులపై ఒత్తిడి తేవడంతో హెలిప్యాడ్ వద్దకు పంపారు. అలాగే మరో నాయకుడు బలిగెర నారాయణరెడ్డిని కూడా లోపలికి రాకుండా అడ్డుచెప్పడంతో కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకొంది. జిల్లా కేంద్రంలో వర్గపోరుకు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగులయ్యతో పాటు పోలీసులు సర్వత్రా కృషిచేశారు. ఉదయం 10.07 గంటలకు గద్వాలలోని హెలిప్యాడ్‌కు చేరుకున్న మంత్రి కార్యక్రమం ముగిసిన తర్వాత తిరిగి మధ్యాహ్నం 12.14 గంటలకు వెళ్లిపోయారు.



పోలీసులు, నాయకుల మధ్య వాగ్వాదం

త్రుటిలో తప్పిన ప్రమాదం

హెలిప్యాడ్ వద్ద మంత్రికి నాయకులు స్వాగతం పలికి పూలబొకేలు ఇచ్చిన తర్వాత ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి కారులో కూర్చొన్నారు. అక్కడి నుంచి కాన్వాయ్ ద్వారా ధరూర్‌కు వెళ్లాల్సి ఉన్నది. ఈ క్రమంలో కొన్ని కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. వెంటనే డ్రైవర్లు అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.

గజమాలతో మంత్రికి ఘన సన్మానం

గద్వాల: ధరూర్ మండల కేంద్రంలో నిర్వహించే అవగాహన కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి గద్వాలకు వచ్చారు. ధరూర్‌కు వెళ్లేదారిలో గోనుపాడు గ్రామం వద్ద మంత్రికి ఆ గ్రామ మాజీ సర్పంచు మజీద్ ఘన స్వాగతం పలికారు. క్రేన్ సహాయంతో గజమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.

భూ భారతిపై అవగాహన కలిగి ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్‌కుమార్

- కలెక్టర్ సంతోష్‌కుమార్

ఎర్రవల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సంతోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులను కల్పించడంతో పాటు భూ సంబంధిత వివాదాలను నివారించేందుకు ప్రభుత్వం అనేక అంశాలను సవరించి కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం కొత్తగా భూ భారతికి శ్రీకారం చుట్టిందన్నారు. దీంతో ఈ చట్టంలో 23 సెక్షన్లు, 18 నిబంధనలు చేర్చడంతో భూ పరిపాలన మరింత స్పష్టంగా, శాస్త్రీయంగా ఉండబోతుందని తెలిపారు. భవిష్యత్‌లో ప్రతి భూమికి ఆధార్ తరహా భూదార్‌తో ప్రత్యేక గుర్తింపు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భూ భారతిలో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని, ప్రతీ రైతు అవగాహన కలిగి ఉండాలనే ఈ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నీలిశ్రీనివాస్, తహసీల్దార్ నరేష్, ఎంపీడీవో సాయిద్‌ఖాన్, రంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విధులపై నిర్లక్ష్యం వహించొద్దు : ఎంపీడీవో



మాట్లాడుతున్న ఎంపీడీవో భాస్కర్

మానవపాడు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విధులపై నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని బోరవెల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ప్రతీ విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సమయపాలన పాటించాలని సూచించారు. పాఠశాలలోని రికార్డులు, హాజరు పట్టికలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంఈవో శివప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

లక్ష్మీవేంకటేశ్వరస్వామికి భక్తుల పూజలు



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మల్దకల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాయచూరు జిల్లా మటుమారి గ్రామానికి చెందిన జగన్నాథరావు కులకర్ణి, కుసుమాబాయి దంపతులు స్వామివారికి ఐదు గ్రాముల బంగారు కండ్ల నామాలు, మీసం అందజేశారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అయిజలో ఐక్యత ర్యాలీ



మాట్లాడుతున్న నాయకులు

అయిజ టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో క్రైస్తవ సంఘాలు శనివారం ఐక్యతా ర్యాలీ నిర్వహించాయి. అలంపూర్ డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని అలంపూర్ చౌరస్తా నుంచి పట్టణంలోని ఎంబీ చర్చి వరకు కొనసాగింది. క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని, తద్వారా చేసే ప్రార్థనలు దేశానికి మేలు చేయాలన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



పులికల్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో జనార్దన్

అయిజ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జనార్దన్ తెలిపారు. శనివారం మండలంలోని పులికల్, సింధనూరు, అయిజలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూదార్ నమోదు, తద్వార అందే ఫలితాల గురించి వివరించారు. సేంద్రియ వ్యవసాయ ఫలితాలు గురించి తెలిజేశారు.

ప్రజల కోసమే పార్టీ పనిచేస్తుంది

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

అయిజ టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : దేశంలో అత్యధికంగా 18 కోట్ల సభ్యత్వాలు కలిగి ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతాపార్టీ అని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. శనివారం మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి హాజరైన మాట్లాడారు. 2014 నుంచి పార్టీ దేశ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని తెలిపారు. గ్రామస్థాయిలో ఉండే కార్యకర్తను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యం ఇచ్చినప్పుడే పార్టీ కూడా కిందిస్థాయిలో పటిష్ఠంగా ఉంటుందని గుర్తుచేశారు. కార్యక్రమంలో అక్కల రమాదేవి, వెంకటేష్‌యాదవ్, మేకల ఆంజనేయులు, లక్ష్మణగౌడ్ రాజేష్‌గౌడు, గోపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామాంజనేయులు

ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు

అలంపూరు: సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు గొంగళ్ల ఈశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

అంతర్రాష్ట్ర మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నాయకులు

అయిజ టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : క్రీడల్లో గెలుపోటములు సహజమని మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు అన్నారు. పట్టణంలో యేబు యువసేన ఆధ్వర్యంలో శనివారం రాత్రి అంతర్రాష్ట్ర మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభించి మాట్లాడారు. ఓడినంత మాత్రానా నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, నేటి ఓటమి రేపటి విజయానికి నాంది కావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ క్రీడల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, హర్యాణా, ఢిల్లీ రాష్ట్రాల నుంచి 12 మహిళా జట్లు తరలివచ్చాయి.

గులాబీ జాతరకు భారీగా తరలి రావాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

కేటీదొడ్డి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు అధ్యక్షతన శనివారం మండలంలోని వెంకటాపురంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హాజరయ్యారు. ముందుగా పాగుంట లక్ష్మీవేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసమే కేసీఆర్ పార్టీని స్థాపించారని, నాటి నుంచి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం పదవులను లెక్క చేయలేదని.. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో నాగర్‌దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య, చక్రధర్‌రావు, మోనేష్, శేఖర్‌నాయుడు, వెంకటేష్‌నాయుడు, శ్రీరాములు, ఎస్.రామునాయుడు, టవర్ మక్బుల్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

ధరూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలోని ఆర్అండ్ఆర్ సెంటర్‌కు ప్రత్యేక ప్యాకేజీ కింద ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, గ్రామస్థులు కోరారు. శనివారం మండల కేంద్రంలోని నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరైన మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2006లో ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా నెట్టెంపాడు ప్రాజెక్టులో గ్రామం ముంపునకు గురైందని, అలాగే 2024 ఆగస్టులో వచ్చిన భారీ వర్షాలకు గ్రామంలో నీరు చేరడంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్అండ్ఆర్ సెంటర్‌కు వెళ్లి అక్కడ గుడిసెలు వేసుకుని జీవనాన్ని కొనసాగిస్తున్నామని మంత్రికి వివరించారు. రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా ఇళ్లు, పొలాలు సర్వం కోల్పోయామని, ఆ సమయంలో తమకు ప్రభుత్వం పట్టాలను పంపిణీ చేసిందన్నారు. ప్రత్యేక ప్యాకేజీ కింద 360 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని గ్రామస్థులు మంత్రికి వివరించారు.

క్విజ్ పోటీలతో మేథో సంపత్తి



మల్దకల్‌లో క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మల్దకల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొనడంతో ఆలోచన శక్తితో పాటు మేథో సంపత్తిని పెంచుకోవచ్చని ఎంఈవో సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ సైన్స్, గణిత క్లబ్‌లపై 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి 28 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మండలస్థాయిలో గణితంలో ఎలిమెంటరీ విభాగం నుంచి యు.సౌమ్య, టీ.శివ, సెకండరీ విభాగంలో ఎం. శివ, వి.శ్రావణి, సైన్స్ నుంచి ఎలిమెంటరీ విభాగంలో బి.షర్మిల, బి.విష్ణువర్ధన్ నాయుడు, సెకండరీ విభాగంలో పి.శ్రావణ్‌కుమార్, యు.సింధు జిల్లాస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈ నెల 21న జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుజాత, భాస్కర్, జాకీర్ హుస్సేన్, ఏకాంత్, కృష్ణయ్య, అనిత, లోకేశ్వరి పాల్గొన్నారు.

ఉండవల్లి: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఈవో రామకృష్ణ తెలిపారు. కే.హర్షిని, ఎం.నందిని, శ్రీవాణి ప్రథమ స్థానంలో నిలిచారు.

అయిజ: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీలను ప్రారంభించారు. దానికి సంబంధించి ప్రశ్నాపత్రాలను పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఫణిశర్మ, ఉపాధ్యాయ బృందం విడుదల చేశారు. గణితంలో నిర్మల్‌కుమార్, ఉమామహేష్, హరినాథ్‌గౌడ్, ఉపదేశ్ ఉన్నారు. సైన్స్‌లో భూమిక, పవన్, అమ్రేష్, ఉపదేశ్ ఉన్నారు.

దాడులను అరికట్టాలని ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

గద్వాల న్యూటౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని కోరుతూ సోమవారం జిల్లా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రాంత బజరంగ్‌దళ్ సహ సంయోజక్ వెంకట్, జిల్లా అధ్యక్షుడు అల్లూరి ఫణిమోహన్‌రావు మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో పరిపాలన పూర్తిగా స్తంభించిపోయిందని, హిందువులకు రక్షణ కరువైందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవో నరేందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. జగదీశ్వర్‌రెడ్డి, వెంకటేష్, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరిలో సేవాగుణం ఉండాలి



బాలికలకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ కుష, కార్యదర్శి గంట కవితాదేవి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె.కుష

గద్వాల క్రైం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో ప్రతీ ఒక్కరు సేవాగుణాన్ని కలిగి ఉండాలని, అప్పుడే సమాజంలో ఉన్నతంగా రాణించవచ్చని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ న్యాయాదికారి కె. కుష అన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో శనివారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 44 మంది బాలికలకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి మాట్లాడుతూ.. జిల్లాలోని పలు పాఠశాలలను తనిఖీ చేసినప్పుడు గ్రామాలకు సరిగా బస్సు సౌకర్యం లేక పాఠశాలలకు వెళ్లే విద్యార్థినుల హాజరుశాతం క్రమంగా తగ్గుతుందని, దీంతో వారు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో సైకిళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి లక్ష్మి, ఎన్.వి.హెచ్. పూజిత, మిధున్ తేజ్, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయాధికారులకు వీడ్కోలు

జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ న్యాయాదికారి కుష, సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ గంట కవితాదేవి జిల్లా నుంచి బదిలీ అవుతున్న సందర్భంగా శనివారం సాయంత్రం బార్ అసోసియేషన్ కార్యాలయంలో సభ్యులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు కావలినర్సింహులు, ఉపాధ్యక్షుడు ఖాజా మహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి జయసింహారెడ్డి పాల్గొన్నారు.

బంగారు గొలుసు మాయం: కేసు నమోదు

గద్వాల క్రైం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం రోడ్డులో ఉన్న ఎస్‌వీ ఈవెంట్ ఫంక్షన్‌హాలులో ఇటీవల ఓ శుభకార్యంలో బంగారు గొలుసు చోరీకి గురైందని బాధితుడు శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ కల్యాణ్‌కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన సత్యనారాయణ ఇటీవల జరిగిన ఓ పెళ్లికి హాజరయ్యాడు. స్నానం చేసేందుకు ఓ గదిలోని బాత్‌రూంకు వెళ్లగా, బయట తన దుస్తుల్లోనే 13 గ్రాముల బంగారు గొలుసు పెట్టాడు. స్నానం చేసి తిరిగి వచ్చే సరికి గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేసినట్లు తెలిపారు. అంతా గాలించిన ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేశాడు.



ధరూరు వెళ్లే మార్గంలో బీటీ రోడ్డుపై గుంతలలో వేసిన మట్టి

మంత్రి వచ్చారు.. గుంతలు పూడ్చారు



జిల్లా కేంద్రంలో గుంతలలో మట్టి వేస్తున్న మునిసిపల్ కార్మికులు

గద్వాల/గద్వాలటౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంతో పాటు నలు దిక్కుల ఉన్న రహదారులు గుంతలమయం అయ్యాయి. నిత్యం వాహనాలు గుంతలతో ఇబ్బందులు పడేవారు. కొందరు కిందపడి గాయాలైన ఘటనలు ఉన్నాయి. శనివారం ఉదయం పట్టణంలోని రహదారులపై ఉన్న గుంతలతో పాటు అంతర్రాష్ట్ర రహదారి ధరూర్ వరకు ఉన్న గుంతలను మట్టితో పూడ్చివేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధరూర్‌లో జరిగే భూభారతి అవగాహన కార్యక్రమానికి వస్తున్నారని అధికారులు ఏర్పాట్లు చేశారు. వాస్తవానికి బీటీరోడ్లపై ఉన్న గుంతలను బీటీతో పూడ్చివేయాలి కానీ మెత్తటి మొరంను వేసి వదిలేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు బీటీ రోడ్లు మంజూరైన పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఇప్పటికే వేసిన రోడ్లపై ఉన్న గుంతల మరమ్మతులకు నిధులు మంజూరు కాకపోవడంతో అధికారులు చేసేది లేక ఇలా మట్టితో గుంతలను పూడ్చివేశారు.